నవభూమి
జిల్లా అనుబంధం
24 డిసెంబర్,2024 మంగళవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in



## ఆరు నెలల్లోనే

# చంద్రబాదుడు

- ప్రజలపై ఏకంగా రూ.రూ.15,485 కోట్ల వడ్డింపు
- కరెంట్ చార్జీల పెంపుతో అన్ని వర్గాలపై భారం
- ఎన్నికల్లో ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకోవాలి
- కరెంట్ చార్జీల బాదుడుపై ఈనెల 27న 'వైఎస్ఆర్‌సీపీ పోరుబాట
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత స్పష్టీకరణ



**అనంతపురము బ్యూరో డిసెంబర్ 23 : నవభూమి** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లోనే కరెంట్ చార్జీల రూపంలో ఏకంగా రూ.15,485 కోట్ల భారాన్ని మోపారని వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. చంద్రబాబు పాలన చంద్రబాదుడుగా మారిందని అన్నారు. సోమవారం వైసీపీ అనంతపురము జిల్లా కార్యాలయంలో 'కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్ఆర్‌సీపీ పోరుబాట' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ "ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఎన్నికల సమయంలో చేసిన వాగ్ధానాలను విస్మరిస్తున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. కరెంట్ చార్జీలు కూడా పెంచారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.15,485 కోట్ల భారాన్ని ప్రజలపై మోపింది. వైసీపీ పాలనలో కరెంట్ చార్జీలు పెంచారు.. మేం వస్తే పెంచము.. తగ్గిస్తాం అని ఎన్నికల సమయంలో చంద్రబాబు పదేపదే ప్రచారం చేశారు. తీరా అధికారంలోకి వచ్చాక నవంబర్‌లో రూ.6072 కోట్ల భారం వేశారు.. జనవరి నుంచి రూ.9412 కోట్లు భారం వేశారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో సామాన్య ప్రజలే కాకుండా కుటీర, మధ్య తరహా పరిశ్రమలు నష్టపోయే అవకాశం ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పామిడి, రాయదుర్గం, పెనుకొండ, హిందూపురంలో కుటీర పరిశ్రమలు అధికం. చార్జీల పెంపుతో అవి మూత పడే అవకాశం ఉంది. ఇప్పటికే తాడిపత్రిలో బండల ఫ్యాక్టరీలు మూసి వేస్తున్న పరిస్థితి. రైతాంగం సమస్యలపై ఈనెల 13వ తేదీన వైఎస్ఆర్‌సీపీ ఉద్యమించిన తర్వాతే ప్రభుత్వంలో కదలిక వచ్చింది. ఈనెల 27వ తేదీన జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కరెంట్ చార్జీల బాదుడుపై వైఎస్ఆర్‌సీపీ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజలను భాగస్వామ్యం చేసుకుని పార్టీ శ్రేణులు ముందుకు కదలాలి. నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేస్తాం. ప్రజల తరఫున వైఎస్ఆర్‌సీపీ పోరాటం చేస్తుంది. ప్రభుత్వం తక్షణం కరెంట్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి" అని తెలిపారు. అనంతపురము నియోజకవర్గానికి సంబంధించి నగరంలోని పాతూరులో ఉన్న బ్రహ్మం గారి గుడి నుంచి ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ర్యాలీ ప్రారంభమై పవర్ ఆఫీస్ వరకు కొనసాగుతుందని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట తప్పి ప్రజలపై భారం వేస్తున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలపై పన్నుల మీద పన్నులు వేయడం దుర్మార్గమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే రూ.85 వేల కోట్ల అప్పు తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పచ్చి మోసకారి అని అన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారని మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్ మెడలు వంచేందుకు వైఎస్సార్ సీపీ పోరాటం చేస్తోందని చెప్పారు. ఈనెల 27వ తేదీన జరిగే నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ ఆరు నెలలైనా ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు చేయలేదన్నారు. విద్యుత్ సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. ప్రజలను బాదడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం దృష్టిసారించాలని సూచించారు.



## సమస్యలు పరిష్కరించడానికి

# చర్య తీసుకోవాలి

- అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా
- కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలపై అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలు పరిష్కరించడానికి చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై వచ్చిన ఆర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కార్యక్రమంలో వచ్చిన రీఓపెన్ అర్జీలకు పరిష్కారం చూపుతున్నారు కానీ ఫీడ్ బ్యాక్ బాగాలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి ప్రభుత్వం జిల్లాల వారీగా ర్యాంకింగ్ ఇస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పరిష్కరించి వాటిని స్క్రీన్ పై అప్లోడ్ చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో ఆలసత్వం చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో వచ్చిన అర్జీదారులను గౌరవిస్తూ వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలను పూర్తిస్థాయిలో విశ్లేషించుకుని పరిశీలించాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణ శాఖ హౌస్ హెూల్డ్ సర్వేను ఈనెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తి చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ. విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా తదితరులు పాల్గొన్నారు.

## గోపన్నపాలెం నుండి భవాని ఇరుముళ్ళతో బయలుదేరిన భవానీలు





**దెందులూరు డిసెంబర్ 23 నవభూమి** మండలంలోని గోపన్నపాలెం వేగవరం మసీదుపాడు పరిధిలోని కనకదుర్గమ్మ భవాని భక్తులు మాల ధరించిన 20 మంది భక్తులు ఎంతో కటోర దీక్షతో భక్తిశ్రద్ధలతో కనకదుర్గమ్మ వారి భవాని మాల స్వీకరించి దీక్ష పూర్తి చేసి గోపన్నపాలెం పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో గోపన్న పాలెం గ్రామనికి చెందిన గురు భవాని మామిడి పోలినాయుడు భవానిస్వామి ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టి కాలినడకన విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకునేందుకు బయలుదేరి వెళ్లారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ వీరిముడులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## గాలాయి గూడెంలో శ్రీ భీమ నాగ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**దెందులూరు డిసెంబర్ 23 నవభూమి** గాలాయగూడెం లోని శ్రీ భీమ నాగలింగేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాలాయగూడెం గ్రామానికి చెందిన ప్రముఖులు శ్రీ మణికంఠ కన్స్ట్రక్షన్స్ అధినేత గంట కోటేశ్వరరావు అచ్చమ్మ దంపతులు శివునికి ప్రత్యేక పూజలు చేసి శివుని దర్శించుకున్నారు. గ్రామానికి చెందిన ప్రముఖులు అంబటి లక్ష్మణరావు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు





### ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్

# నిబంధనలు పాటించాల్సిందే

- మద్యం తాగి నిబంధనలు విరుద్ధంగా వాహనాలు నడిపి మీ కుటుంబానికి దూరం కావద్దు
- వాహనాలు జాగ్రత్తగా నడిపి క్షేమంగా ఇంటికి చేరండి
- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి భీమారావు వెల్లడి









**దెందులూరు డిసెంబర్ 23 నవభూమి** వాహనదారులు తప్పనిసరిగా కోర్టు ఉత్తర్వులు అనుసరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బయటికి వెళ్లిన మీరు క్షేమంగా తిరిగి ఇంటికి రావాలని మీ కుటుంబ సభ్యులు. మీ తల్లిదండ్రులు ఎదురుచూస్తూ ఉంటారని ఏలూరు జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జానంపేట డ్రైవింగ్ టెస్టింగ్ కార్యాలయ అధికారి బి భీమారావు. అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ నరేంద్రబాబు. అన్నారు. సోమవారం దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం జానంపేట డ్రైవింగ్ టెస్టింగ్ కార్యాలయ ఆవరణలో డ్రైవర్లు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమాన్ని వెహికల్ స్పెక్టర్ బి బీమారావు నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని రికార్డులు తమ వద్ద ఉంచుకోవాలని మోటార్ సైకిల్ వాహనదారులు తప్పనిసరిగా తలకు హెల్మెట్ ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని మీకోసం మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉంటారని అన్నారు. ఎక్కువ ప్రమాదాల్లో మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన ఎక్కువ ప్రమాదాలు గురై తలకు బలమైన గేయాలై మృతి చెందుతున్నారని అన్నారు. విద్యార్థులు ఎక్కువగా రేస్ పార్టీలు పెట్టుకోవడం వల్ల మోటార్ రేస్ సైకిల్ పోటీలు నిర్వహించుకుని ప్రమాదాలు గురవుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు కాలేజీ యాజమాన్యం సైతం విద్యార్థుల ప్రవర్తన లైసెన్సు హెల్మెట్ ధరించే విధంగా చర్యలు తీసుకోవడం వల్ల ఉపయోగం ఉంటుందని అన్నారు. నెంబర్ ప్లేట్లపై ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు రాయవద్దని తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లపై బండి నెంబర్ ఉండాలని అన్నారు. రవాణా శాఖలో ఓవర్లోడి మీద రాసే కేసుల్లో రవాణా ఫోన్ యాప్ లో కొన్ని సమస్యలు ఉండటం వల్ల ఓవర్ లోడ్ మీద రాసే కేసులకు ఎక్కువ అపరాధ రుసుము కనబడుతుందని వాహనదారులు భయపడకుండా ఆ సమస్యను పరిష్కరించుకునేందుకు ఏలూరు రవాణా శాఖ కార్యాలయంలో సంప్రదిస్తే సరి చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లకు లారీ డ్రైవర్లకు వాహనదారులకు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని సీట్ బెల్ట్ పెట్టుకోవాలని హెల్మెట్ ధరించాలని తదితర నిబంధనలపై డ్రైవర్లతో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ భీమారావు అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ నరేంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు. రోడ్ రవాణా శాఖ అధికారులు సిబ్బంది ఉన్నారు

# విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండండి

- పాఠశాలలో సమస్యల్ని పరిష్కారిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సునీత
- విద్యార్థిదశలో చదువు,మీలక్ష్యాలు మాత్రమే కనిపించాలి
- రామగిరికస్తూరిబాబాలికలపాఠశాలలో క్రిస్మస్‌వేడుకలు
- విద్యార్థినిలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన



**అనంతపురం బ్యూరో డిసెంబర్ 23 నవభూమి** విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి.. మంచి నడవడికతో ముందుకెళ్లాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థినులతో కలసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి విద్యార్థినిలకు తినిపించారు. అనంతరం పాఠశాల మొత్తం ఆమె పరిశీలించారు. ఇంటర్ వరకు ఇక్కడ తరగతులు ఉండటంతో వారితో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థినిల నుంచి తెలుసుకున్న కొన్ని అంశాల గురించి ఆమె కొన్ని సూచనలు చేశారు. వాటర్ ప్లాంట్ పాడైందని.. మరమ్మతులు చేయించమని విజ్ఞప్తి చేయగా.. ఒక్క రోజులోనే ప్లాంట్ రిపేర్ చేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆట స్థలం లేదని అక్కడున్న సిబ్బంది, విద్యార్థులు చెప్పగా.. మండలం రెవెన్యూ అధికారితో మాట్లాడి అనువైన స్థలం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థినిల మధ్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇటీవల కొంత మంది సెల్ ఫోన్లు చూసి చెడు దోవ పడుతున్నారని.. ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో మిమ్మల్ని చదివిస్తున్నారని.. దానిని వమ్ము చేసుకోవద్దన్నారు. చదువు విలువ ఏంటన్నది అది కోల్పోతేనే తెలుస్తుందన్నారు. అందుకే ప్రతి ఒ?క్కరూ తమ జీవితంలో ఒక లక్ష్యాన్ని పెట్టుకుని అందుకనుగుణంగా ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు....



## గాలాయగూడెంలో వేగంగా జరుగుతున్న కళ్యాణమండపం పనులు

### దాత ఎస్ఎంఆర్ పెదబాబు సహా కారంతో అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి కళ్యాణ మండప నిర్మాణం





**దెందులూరు డిసెంబర్ 23 నవభూమి** మండలంలోని గాలాయగూడెం గ్రామ పరిధిలో ఉన్న గ్రామ దేవత అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయాల పరిధిలో కళ్యాణ మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో రూ 5 లక్షల రూపాయల ఎస్ఎంఆర్ రియల్ ఎస్టేట్స్ అధినేత షేక్ ఎస్ఎంఆర్ పెదబాబు 5 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. దీంతో గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు వేగంగా నాణ్యతతో ఉత్సవాలకు ఉపయోగపడే విధంగా భక్తుల సౌకర్యార్థం భారీ కళ్యాణ మండపాన్ని నిర్మాణ పనులు వేగవంతంగా చేస్తున్నారు

## పోరుబాట పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చిర్ల

**కొత్తపేట డిసెంబర్ 23 (నవభూమి విలేకరి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ చార్జీలను పెంచుతూ, ప్రజలపై 'చంద్రబాదుడు'ను తిరిగి మొదలుపెట్టాడని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం కొత్తపేటలో ఆముడా మాజీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద జరిగిన సమావేశంలో వైఎస్ఆర్సీపీ పోరుబాట పోస్టర్ ను చిర్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల పెంపుదల ఉండదని చంద్రబాబు ప్రజలను నమ్మించి ఎన్నికల్లో గెలిచాడని,అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే యూజర్ చార్జీలు పేరుతో విద్యుత్ బిల్లులను విపరీతంగా పెంచటం సరికాదన్నారు.దీనికి నిరసనగా వైయస్ఆర్ సిపి అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వైయస్ఆర్ సీపీ పోరుబాట కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ముఖ్య నాయకులు కార్యకర్తల అభిమానులు తదితరులు పాల్గొన్నారు .



# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

- అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ
- రైతుబాగుంటేనేదేశం బాగుంటుంది






**అనంత పురం డిసెంబర్ 23నవభూమి** అనంతపురం నగరంలోని రజాక్ ఫంక్షన్ హాల్‌లో రైతుసంఘాలు, రైతు సహాయసంఘాల ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సదస్సుఘనంగానిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ భూమిపై సమస్త జీవరాసులు, పక్షులు, పశువులు, ప్రజల సంతోషంగా ఆరోగ్యంగా జీవించాలంటే రైతు బాగుండాలి. రైతులు బాగుంటేనే ఆ గ్రామము ప్రాంతము, ఆ రాష్ట్రము, ఆ దేశం అభివృద్ధి చెందుతుందని ఎంపీ తెలియజేశారు. రైతుల కోసం తాను కిసాన్ ట్రైన్ ను కేంద్రస్థాయిలో ప్రయత్నం చేస్తున్నానని ఈ మధ్యకాలంలో తాడిపత్రి నుంచి బనానా రైల్ ట్రాన్స్పోర్ట్ ద్వారా విదేశాలకు అధికారులు , నాయకుల సహకారంతో అనంతపురం పండ్లను ఎగుమతి చేయించామని సీఎం కూడా అభినందించారని తెలియజేశారుఆర్ డి టి మల్లారెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో సమస్యలు వ్యక్తులు ఇంటికి పరిమితమైతే రైతులు మాత్రమే వ్యవసాయం చేసి ప్రజలకు ఆహారాన్ని అందించాలని గుర్తు చేశారు. నరేంద్రస్వరూప్ మాట్లాడుతూ తాను ఏర్పాటు చేసినటువంటి రైతు సహకార వేదిక రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. నాగరాజు బానుజాలు మాట్లాడుతూ తాను ఎంతో మంది రైతులకు న్యాచరల్ ఫార్మింగ్ లో శిక్షణ ఇవ్వడం ఎంతో సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రాల అనేకమంది రైతులు పాల్గొనడంజరిగినది. వారందరూ తమ వ్యవసాయంలో ఉన్నటువంటి మెలకువలు, శాస్త్రవేత్తలు ఇచ్చినటువంటి సూచనలు ఈ వేదిక ద్వారా తెలుసు కు న్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ తీగల వల్ల అనుకోని ప్రమాదంలో చనిపోయినటువంటి రైతుల కుటుంబాలకు 25వేల రూపాయలు చొప్పున హార్టికల్చర్ రైతు సంఘం నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.రైతు రత్న" ఈ కార్యక్రమంలో ఆదర్శ నాచురల్ వ్యవసాయ రైతులను రైతు రత్న బిరుదుతో రెండు తెలుగు రాష్ట్రాల్లో 60 మందిని ఎంపిక చేసి, సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రముఖులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, యువకులు, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వ్యవసాయానికి యాంత్రీకరణ తోడైతే

# అద్భుతాలు సృష్టించవచ్చు

- అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దిశగా ప్రోత్సహిస్తున్నారు
- రైతులతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- సబ్సిడీతో పంట కోత యంత్రాన్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత





**అనంతపురం డిసెంబర్ 23 నవభూమి** వ్యవసాయానికి యాంత్రీకరణ తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన రైతు శివశంకర్ కి సబ్సిడీతో పంట కోత యంత్రాన్ని ఆమె అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు దరఖాస్తు చేసుకోగా.. సబ్సిడీతో మంజూరు చేసింది. యంత్రం విలువ 5లక్షల 70వేలు కాగా.. ప్రభుత్వం 2లక్షల రూపాయలు సబ్సిడీ ఇవ్వగా... మిగిలిన 3లక్షల 70వేల రూపాయలు రైతు చెల్లించారు. యంత్రాన్ని అందుకున్న రైతు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రంగా ఉందని.. దీని వలన రైతులపై అదనపు భారం పడుతోందన్నారు. కొన్ని సార్లు సకాలంలో పనులు కూడా జరగడం లేదన్నారు. అందుకే యంత్రాల ద్వారా ఇలా పంట కోతలు చేస్తే సమయం ఆదా అవుతుందని, పని సులువు అవుతుందన్నారు. అందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇలా పథకాలు రైతులు కోల్పోయారని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు...

# గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలకు ముహూర్తం ఫిక్స్







**దెందులూరు డిసెంబర్ 23 నవభూమి** జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరు పొందుతూ రాష్ట్రస్థాయిలో సుప్రసిద్ధ గాంచిన ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలోని గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించేందుకు వేద పండితులచే సమూహోర్తాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామములో వెలసిన శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి 68వ వార్షికోత్సవ సందర్భంగా ఈ సోమవారం గాలాయగూడెం ఆలయ కమిటీ మరియు ఆలయ అర్చకులచే ఉత్సవ ప్రారంభానికి పందిరి రాట తో ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగినది శ్రీ అచ్చమ్మ పేరంటాల తల్లి ఉత్సవములు ది 04-02-2025నుండి 12-02-2025 వరకు జరుగుతాయి 13-02-2025 తేదీని వేలాదిమందికి మహా అన్న సమాధాన కార్యక్రమం కలదు అని ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు

# విశాల ఫెర్రర్‌కు మహిళా సాఫల్య పురస్కారం



**అనంతపురం డిసెంబర్ 23 నవభూమి** ఆర్డిటి మహిళా సాధికారిత డైరెక్టర్ విశాల ఫెర్రర్‌కు దక్షిణ భారతదేశ మహిళ సాఫల్య పురస్కారం అందజేశారు. కర్ణాటకలోని బెంగళూరులో జరిగిన కే ఈ ఏ ప్రభాస్ ఆడిటోరియంలో ఆమె ఈ పురస్కారాన్ని ఎస్ ఐ డబ్ల్యూ ఏ ఏ సీఈవో రాధా చేతుల మీదుగా విశాలా ఫెర్రర్ పురస్కారాన్ని అందుకున్నారు. ఆర్డిటి మహిళా డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమె పేద మహిళల స్వయం ఉపాధికి బాటలు వేయడం, బాల్య వివాహాలను నిరోధించడం, మహిళల హక్కులపై అవగాహన సదస్సులు నిర్వహించడం, లాంటి కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తీసుకువస్తున్నారు. మహిళల్లో ఆత్మ స్థైర్యం నింపడానికి అనేక కార్యక్రమాలు, బాలికలకు ప్రత్యేకంగా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ సేవలను గుర్తించిన ఆమెకు దక్షిణ భారత మహిళ సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. విజిలెన్స్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ చౌదరి, సేవా తత్పరుడు రవికాంత్ రమణలు పాల్గొన్నారు. ఈ అవార్డు అందుకున్న విశాల ఫెర్రర్ ను పలువురు ఆర్డిటి డైరెక్టర్లు సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా విశాల ఫెర్రర్ మాట్లాడుతూ పేద మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే తమ లక్ష్యం అన్నారు. బాల్యవివాహాల వల్ల యువతుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారు అవుతున్నాయని బాలికల తల్లిదండ్రులు గమనించి బాలికలకు 18 సంవత్సరాలు నిండిన వారికి వివాహాలు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. భారత రాజ్యాంగంలో రూపొందించిన మహిళల హక్కులపై అవగాహన కల్పించారన్నారు. మహిళలు ఆర్థికంగా విద్యాపరంగా, సామాజికపరంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఆర్డిటి డైరెక్టర్ విశాలా ఫెర్రర్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటికి ఏపీ పంచాయతీ రాజ్

# ఛాంబర్ ఘనంగా సన్మానం

- నేను ఎమ్మెల్యే స్థాయికి వచ్చానంటే పంచాయతీరాజ్ ఛాంబర్ వల్లనే
- ఇందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాజేంద్రప్రసాద్ కు కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే దగ్గుపాటి గొప్ప మనసున్న వ్యక్తి.. బాబు రాజేంద్రప్రసాద్






**అనంతపురం డిసెంబర్ 23 నవభూమి** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఘనంగా సన్మానించింది. అనంతపురం జడ్పీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ పంచాయతీరాజ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే స్థాయికి వచ్చానంటే... కచ్చితంగా పంచాయతీరాజ్ ఛాంబర్ వలనేనని అన్నారు. ఆ రోజు ఎంపీపీగా ఎమ్మెల్యే పరిటాల సునీత అవకాశం కల్పించారని.. ఆ తర్వాత పంచాయతీరాజ్ ఛాంబర్ లోకి రాజేంద్రప్రసాద్ తీసుకోవడం వలన తనుకు అవకాశాలు వచ్చాయన్నారు. గతంలో సర్పంచుల హక్కుల కోసం, గ్రామాల అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని అన్నారు. అప్పట్లోనే నారా లోకేష్ దృష్టిలో ఉన్నానని.. ఆరోజే నాకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించేందుకు బీజం పడిందన్నారు. పంచాయతీరాజ్ ఛాంబర్ లో సర్పంచుల సంఘాన్ని నేను ఎప్పటికీ మరువలేనన్నారు. భవిష్యత్తులో సర్పంచుల హక్కుల కోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి ఎప్పటికప్పుడు మీ సమస్యలు తీసుకెళ్లి పరిష్కారం చేసేందుకు నా వంతుగా పనిచేస్తానని అన్నారు. తనను ఎమ్మెల్యేగా చూడవద్దని మీలో ఒక సభ్యుడు గానే భావించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షుడు బాబు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఒక మంచి మనసున్న వ్యక్తి అని అభిప్రాయపడ్డారు. ఆయన ఎమ్మెల్యే అయ్యారంటే పంచాయతీరాజ్ ఛాంబర్ గర్విస్తోందని... మాలో ఒకరు ఈ స్థాయికి వెళ్ళినందుకు తమకు సంతోషంగా ఉందన్నారు. దగ్గుపాటికి సన్మానం చేయడం అంటే మాలో మాకు సన్మానం చేసినట్టుగానే ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, పంచాయతీరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ రాజు, పంచాయతీరాజ్ రాష్ట్ర ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డేగల కృష్ణమూర్తి, ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిరెడ్డి, పంచాయతీరాజ్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ధనుంజయ యాదవ్, పంచాయతీరాజ్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముత్యాలరావు, ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూషణ్, వెంగమ నాయుడు, పంచాయతీ రాజ్ రాష్ట్ర కమిటీ నాయకులు ప్రతాప్ నాయుడు, వేలూరు రంగయ్య, వీరేష్, సుబ్బరామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీరాజ్ ఛాంబర్ కమిటీ మెంబర్లు, సర్పంచ్ సంఘం నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రవాణా యాప్‌లో

# వచ్చిన తప్పును సరిచేసాం

- కోట్ల రూపాయల్లో అపరాధ రుసుం అనే ప్రచారాలను ఎవరు నమ్మవద్దు





**దెందులూరు డిసెంబర్ 23 నవభూమి** ఈరోజు ఉదయం నుండి కొన్ని వార్త సాధనల ద్వారా కొన్ని సోషల్ మాధ్యమవుల ద్వారా ఒక బొలెరో వాహనానికి కోటి 70 లక్షల రూపాయల జరిమానా విధింపబడుతున్న తన వార్త ప్రచురితమవుతుంది. అయితే వాస్తవంగా ఆ వాహనానికి ఆ జరిమానా విధింపబడినట్లు రసీదు రావడం నిజమైన విషయమే. సాధారణంగా జరిమానా టన్నులలో విధింపబడుతుంది ఆ వాహనానికి మూడు టన్నులు అధికంగా ఉంది. అయితే ఆ వాహనానికి ఆన్లైన్ ద్వారా జరిమానా విధించే సమయంలో టన్నులకు బదులుగా కేజీలకు జరిమానా విధించడం జరిగింది అయితే ఇది సిస్టం లో జరిగిన తప్పిదంగా( టెక్నికల్ ఎర్రర్ )మేము గుర్తించాము. ఆదివారం సెలవు దినం కావడంతో టెక్నికల్ ఎర్రర్ ను సరి చేయడం మాకు సాధ్యం కాలేదు. సోమవారం ఉదయం ఈ టెక్నికల్ ఎర్రర్ ను మేము పూర్తిగా సరిచేసాము. ఈ విషయాన్ని సదరు వాహన యజమానికి సైతం తెలియజేసాము. మా వల్ల జరిగిన ఈ పొరపాటుకు యజమాని కి ఇప్పటికే రవాణా శాఖ కార్యాలయం తరఫున క్షమాపణలు తెలియజేస్తాము. ఆయనకు విధింపబడిన అసలు జరిమానా 26 200 మాత్రమే ఆయనకి జరిమాన విధించాము కావున మీడియా సోదరులు సహృదయంతో ఈ విషయాన్ని గమనించగలరని మా మనవి అని తెలియపరుస్తున్నామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి భీమారావు తెలిపారు

# ఓబుల్ రెడ్డి భౌతికకాయాన్ని నివాళులర్పించిన మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి



**పెద్దపంజాణి నవ భూమి న్యూస్ డిసెంబర్ 23** పెద్దపంజాణి మండలం ముదరంపల్లి గ్రామం నకు చెందిన ఓబులురెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యానికిగురికాగా సోమవారం ఉదయం తుది శ్వాస విడిచారు ఆ విషయ తెలుసుకున్న మాజీ ఎంపీపీ రెడ్డివారి విజయభాస్కర్ రెడ్డి ఓబుల్ రెడ్డి మృతదేహానికి నివాళులు హార్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారితో పాటు వేమారెడ్డి, జయారెడ్డి, గణపతి తదితరు పాల్గొని ఓబుల్ రెడ్డి మూర్తికి నివాళులర్పించారు

# తెలుగుదేశం పార్టీ ఉచిత సభ్యత్వ నమోదు

### సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### టిడిపి నేత గురురాజ్ దేశయ్



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 23 (నవభూమి):** తెలుగుదేశం పార్టీ ఉచిత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బడుగు బలహీన వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నేత దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్ అన్నారు. నందవరం మండల పరిధిలో దేశయ్ నెట్వర్క్ కార్యాలయములో తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలవడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.సభ్యత్వాన్ని నమోదు చేసుకున్న వ్యక్తికి ఐదు లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని డిసెంబర్ 31వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు.చాలామంది ప్రజలు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వాన్ని నమోదు చేయించుకున్నారు.సభ్యత్వాన్ని ఫ్రీ నమోదు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,కె.శివ,కాశీం, శివ,అజయ్, దేశాయ్ నెట్వర్క్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# 22 బాక్స్‌ల కర్ణాటక మద్యం స్వాధీనం..రెండు బైకులు సీజ్

**కోసిగి.డిసెంబర్23(నవభూమి )** కోసిగి మండలం పరిధిలోని ఐరన్ గల్లు రైల్వే గేటు దగ్గర సోమవారంనాడు ఉదయం దాడులు నిర్వహించి 22 టెట్రా ప్యాకెట్ల బాక్స్ లు పట్టుకొని రెండు బైక్ లు సీజ్ చేసినట్లు కోసిగి ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐ మంజునాథ్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి ఐరన్ గల్లు గ్రామం సమీపంలోని ఐరన్ గల్లు రైల్వే గేట్ వద్ద దగ్గర మండల పరిధిలోని డి, బేలగల్లు గ్రామానికి చెందిన బోయ చిన్న నరసన్న , అను నతనిని అరెస్టు చేసి అతని వద్ద 22 పెట్టెల కర్ణాటక మద్యం 90 ఎం.ఎల్ టెట్రా (2112) ప్యాకెట్లను మరియు రెండు మోటార్ సైకిళ్ళని ను స్వాధీన పరచుకుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడమైనదని ఆయన తెలిపారు ఇందులో బేలగల్లు గ్రామానికి చెందిన బోయ నాగరాజు తప్పించుకుని పోయి పరారిలో ఉన్నాట్లు ఎస్సై తెలిపారు..



### రహదారి భద్రత నియమాలను వాహనదారులందరూ

# తప్పనిసరిగా పాటించండి

- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించండి.. క్షేమంగా గమ్యాన్ని చేరండి
- రహదారి భద్రత నియమాలను పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తప్పవు
- హెల్మెట్ పై అవగాహన ర్యాలీని ప్రారంభించిన అడిషనల్ యస్.పి సౌజన్
- నెల్లూరు అడిషనల్ యస్.పి టి హెచ్ సౌజన్య








**నెల్లూరు,డిసెంబర్ 23,(నవభూమి)::** ప్రజల ప్రాణాలు,భద్రతే ధ్యేయంగా ట్రాఫిక్ డివిజన్,జిల్లా పోలీస్ యంత్రాంగానికి జిల్లా యస్.పి. ఆదేశాలు మేరకు నెల్లూరు జిల్లా పోలీసు కార్యాలయం వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు పోలీస్ అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా అడిషనల్ యస్.పి సిహెచ్ సౌజన్ పాల్గొని.. ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిషనల్ యస్.పి సిహెచ్ సౌజన్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితమని, ఒక రక్షణ కవచంలాగా కాపాడుతుందని,ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ప్రజలకు సూచించారు.ప్రజల సంక్షేమం కోసమే పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని.. ప్రజలు సహకరించాలని కోరారు.రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి, క్షేమంగా గమ్యాన్ని చేరాలన్నారు. హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాలు, ధరించకపోవడం వలన జరిగే అనర్ధాలు గురించి ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించడం కోసమే నెల్లూరు పోలీసులు హెల్మెట్ ధరించి.. ర్యాలీ నిర్వహించారని తెలిపారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని,మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం,ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని.. రోడ్డు భద్రతా నియమాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లాలో హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠినంగా ఎం వి ఏ సిటీ ప్రకారం కేసులు నమోదు చేసి.. వారిపై ఈ చలానా ద్వారా జరిమానా విధించటం జరుగుతుందన్నారు.అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు డయల్ 112 ను సంప్రదించి,పోలీసుల సేవలను పొందాలని కోరారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో యస్.బి డి.ఎస్.పి శ్రీనివాస రావు,రూరల్ డి.ఎస్.పి జి.శ్రీనివాసరావు,ఏ ఆర్ డి.ఎస్.పి చంద్రమోహన్, ఏవో చంద్రమౌళి,టౌన్ సీఐలు,ఆర్ ఐ లు,ట్రాఫిక్, డిసిఆర్బి,డిపిఓ,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### టోనీ బాబు ఆధ్వర్యంలో నిరుపేదలకు

# దుప్పట్లు,చీరల పంపిణీ

**నెల్లూరు,డిసెంబర్ 23,(నవభూమి)::**నెల్లూరు జిల్లా జనసేన పార్టీ నేత టోనీ బాబు ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ రీడింగ్ నందు అమూల్య స్వచ్ఛంద సేవా సహకారంతో క్రిస్మస్ పండుగ వేడుక సందర్భముగా నిరుపేదలకు దుప్పట్లు,మహిళలకు చీరలు పంపిణీ చేశారు. క ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ ఈఫోట్రమ్,స్టీవెన్ పాల్గొని.. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు టోని బాబు మాట్లాడుతూ గత 10 సంవత్సరముల నుండి జనసేన పార్టీ ఆధ్వర్యంలో అమూల్య స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు,చీరలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు.క్రీస్తు పుట్టుకను కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్నామన్నారు.అదే విధంగా పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులు డిసెంబర్ 25వ తేదీ క్రిస్మస్ పండుగ రోజు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని అనాధలకు పేదలకు అన్నదాన కార్యక్రమం, దుప్పట్లు పంపిణీ చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఘనంగా జరగడానికి తన సోదరుడు జన సేన నాయకుడు బూదూరు వెంకటేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోతురాజు,శ్యామ్,వెంకటేశ్వర్లు, రహమతుల్లా,జ్యోతి,జి లక్ష్మి,రాజా,ప్రశాంత్,స్టీఫెన్, షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.





# ఏడాదిన్నరా లోపల రైల్వే లైన్ పనులు పూర్తి

## కేంద్ర మంత్రి సోమన్న



**మడకశిర,డిసెంబర్23, నవభూమి:**ఆగిన రైల్వే లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలనీ కేంద్ర సహాయ మంత్రి వి.సోమన్న ను సోమవారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు,మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ గుండుమల తిప్పేస్వామి ఇరువురు నాయకులు మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా మంత్రితో వారు మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ -కర్ణాటకలను కలిపే రాయదుర్గం తుమకూరు రైల్వే లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలనీ కేంద్ర జలశక్తి రైల్వే సహాయ మంత్రిని కోరినట్లు తెలిపారు. మంత్రి స్పందిస్తూ 15 ఏళ్ళ కిందట రాయదుర్గం - తుమకూరు రైల్వే లైన్ మంజూరు కాగా ఇప్పటికి వరకు పూర్తి కాలేదన్నారు. ఈ పనులను ఏడాదిన్నరా లోపల పూర్తి చేసి రాయదుర్గం - మడకశిర మీదుగా తుమకూరుకు రైలును నడపూతామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# పాడి ఎద్దులను కోల్పోయిన రైతు



**మాడుగుల డిసెంబర్ 23 నవ భూమి** గ్రామానికి చెందిన పోతల సుభద్ర అనే రైతు పాడి ఎద్దులతో ప్రతి ఇసుక తరలిస్తూ జీవనం సాగిస్తున్నారు.ప్రతి రోజూ లాగే ఈ రోజు కూడా ఎడ్ల బండి తో జంపెన ఏరు కు ఇసుక కోసం వెళ్ళాడు.ఎప్పటిలాగే ఏరు లో ఎద్దులు ఉంచి ఇసుక ఎక్కిస్తున్నాడు.రెండు ఎద్దులు ప్రమాదవశాత్తు మరణించాయి. ఈ విషయం తెలుసుకున్న మాడుగుల జనసేన పార్టీ నాయకులు రొబ్బా మహేష్ ఆధ్వర్యం లో పొతల సుభద్ర కుటుంబాన్ని పరామర్శించి విచారం వ్యక్తం చేశారు.అనంతరం జనసేన పార్టీ తరపున 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎడ్ల బండి రైతు సంఘం , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వేగవరంలోని బాలుర క్రికెట్ పోటీలను పరిశీలించిన ప్రభుత్వ వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నతనియల్





**దెందులూరు డిసెంబర్ 23 నవభూమి** క్రీడాకారులు నిత్యం క్రీడలకు సంబంధించిన క్రీడలో మెలకువలు తెలుసుకుంటూ సాధన చేస్తూ క్రీడల నిర్వహణ పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నతనియల్ అన్నారు.సోమవారం మండలం లోని గోపన్న పాలెం పంచాయతీ పరిధిలోని వేగవరం లోని హేలాపురి సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో యూనివర్సిటీ స్థాయి బాలుర క్రికెట్ పోటీలను హేలాపూరి సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం లావణ్య.కళాశాల ఎవో కరుణానిధి తో కలిపి బాలుర క్రికెట్ పోటీలను వారు పరిశీలించారు.

# అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తాం

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల - నవభూమి** అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ అర్జీ దారులకు భరోసా కల్పించారు. డిసెంబర్ 23న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారులతో ముఖాముఖీ మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన అర్జీ దారుల సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అర్జీల పై తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి నివేదించాలని పోలీస్ అధికారులకు సూచించారు. కుటుంబ కలహాలు, భూ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు ఇతర పలు కారణాలతో మొత్తం 46 మంది అర్జీదారులు వారి సమస్యలను విన్నవించుకున్నారని ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సీఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# అమిత్ షాను మంత్రి పదవి నుంచి భర్తరాఫ్ చేయాలి




**బాపట్ల - నవభమి :** కేంద్ర హెూంమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కేంద్ర మంత్రి పదవి నుంచి తక్షణమే భర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కాగితా కోటిశ్వరావు తెలిపారు.బీఎస్పీ పార్టి కార్యాలయంలో నియోజక వర్గ ఇన్చార్జి గుదే రాజారావు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24వ తేదీ మంగళవారం ఉదయం 10గంటలకు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్‌ని కలిసి మెమొరాండం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి అఖిలపక్ష పార్టీలు,ప్రజా సంఘాలు,దళిత సంఘాల,ప్రతినిధులు,సమత సైనిక్‌దళ్, సిపిఎం, సిపిఐ,కాంగ్రెస్ పార్టీ,సమాజ్వాద్ పార్టీ,అమ్‌ఆద్మీ పార్టీ,ఎంఎల్ డెమోక్రసీ,విసికె పార్టీ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# ప్రతి ఫిర్యాదు పరిష్కరించాలి

**పుట్టపర్తి - నవభూమి** ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలని అ?ధికారులను కలెక్టర్ టీఎస్ చేతన ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో 246 అర్జీలు వచ్చాయి. వాటిని కలెక్టర్ స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలు వ్యయప్రసాలకు ఓర్చి జిల్లాకేంద్రానికి వచ్చి ఫిర్యాదులు ఇస్తున్నారనీ, వాటిని క్షుణంగా పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. పరిష్కరించలేని సమస్యను ఫిర్యాదుదారుడికి అర్థమయ్యేలా వివరించి, వారిని సంతృప్తి పరచాలన్నారనను. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డీఆర్వో విజయసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డి, డీపీఓ సమత, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డీఎసఓ వంశీకృష్ణారెడ్డి, జిల్లా సహకార అధికారి కృష్ణానాయక్ పాల్గొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం(డీపీఓ)లో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ రత్న అర్జీలు స్వీకరించారు. 50 ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్ట పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పేద ప్రజలను నమ్మించి నట్టేట ముంచిన చంద్రబాబు

### పెంచిన కరెంట్ బిల్లులకు నిరసనగా ఈనెల 27న వైఎస్సార్సీపీ పోరుబాట

### బ్రోచర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున



**బాపట్ల – నవభూమి :** అధికారం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో అడ్డుగోలు హామీలు ఇచ్చి పేద ప్రజలను నమ్మించి నట్టేట ముంచారని మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున మండిపడ్డారు. పేదప్రజలను దెబ్బమీద దెబ్బ కొడుతూ బిల్లుల రూపంలో వారి రక్తాన్ని పీల్చుకుంటున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెలిపారు. కరెంట్ ఛార్జీల బాదుడుపై వైఎస్సార్సీపీ పోరుబాటకు సిద్ధమైందన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పోరుబాట బ్రోచర్ ఆవిష్కరించారు. ఈనెల 27న జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జున మాట్లాడుతూ నియోజకవర్గంలోని పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఆయా నియోజకవర్గాల విద్యుత్ శాఖాధికారులకు పేదప్రజలపై మోపుతున్న అదనపు భారాన్ని వెంటనే తగ్గించాలని కోరుతూ పేదల పక్షాల వినతిపత్రాలను అందజేయాలన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎలాంటి బిల్లులు పెంచమని, మేము పేదప్రజల రక్తాన్ని పీల్చుకుంటున్నారన్నారు. విద్యుత్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తూ 2000 సంవత్సరంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టిన రైతులపై బషీరాబాగ్ కాల్పులు జరిపించిన ఘనుడు చంద్రబాబు అన్నారు. కరెంటు చార్జీల బాదుడుపై చంద్రబాబు ద్వంద్వ వైఖరిని తూర్పారపట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చార్జీల పెంపును ఉపసంహరించుకొనే వరకు వైయస్సార్ సీపీ పేదల ప్రక్షాన పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎన్నికల్లో పేదలకు హామి ఇచ్చిన పథకాలు ఇవ్వకపోగా, ప్రజల నుంచే వసూళ్లకు దిగిన ఘనుడు చంద్రబాబు అన్నారు. ఎన్నికల సమయంలో బాబు చెప్పిన ష్యూరిటీ అంతా బోగస్ బాదుడు మాత్రమే గ్యారెంటీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కడపలో జరిగిన సభలో వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ అందిస్తున్నాం. ఇళ్లకు 24 గంటలూ ఇస్తున్నాం. భవిష్యత్లో ఎంత కావాలంటే అంత కరెంట్ ఇచ్చి రేట్లు పెంచకుండా ముందుకు పోయే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అంటూ అర్భాటంగా ఇచ్చిన హామి ఏమైదంటూ చంద్రబాబుపై ధ్వజమెత్తారు. 2023 ఫిబ్రవరి 16న పెద్దాపురం సభలో తమ్ముళ్లూ.. ఏడు సార్లు కరెంటు చార్జీలు పెంచారా లేదా? ఏవమ్మా ఆడబిడ్డలూ మీరు చెప్పండి. నేనున్నప్పుడైనా కరెంటు చార్జీలు పెంచానా? లోటు బడ్జెట్ ఉన్నా కరెంటు చార్జీలు పెంచకుండా పరిపాలన సాగించిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం.. అంటూ అర్భాటంగా ప్రకటించిన ప్రకటన ఆరు నెలలోనే ఏమైందయ్యా చంద్రబాబు అంటూ ప్రశ్నించారు. అవసరమైతే చార్జీలు తగ్గిస్తానంటూ బూటకపు హామీలు గుప్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఈవూరి గణేష్, పర్చూరు సమన్వయకర్త యడం బాలాజీ, వేమూరు సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు, బాపట్ల పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, మండల అధ్యక్షులు కోకిరాఘవరెడ్డి, మాజీమార్కెట్యార్డు ఛైర్మన్ గవినికృష్ణమూర్తి, పార్టీ ప్రచారకమిటీ ఛైర్మన్ వడ్డిముక్కల డేవిడ్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, విద్యార్థివిభాగం అధ్యక్షులు యల్లావుల సోహిత్, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు జోగిరాజా, జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య, మహిళా విభాగం నాయకురాలు గొర్రుముచ్చు పుష్పరాజ్యం పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు చూపిన

# బాటలో నడవాలి

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల –నవభూమి :**యేసుక్రీస్తు చూపిన బాటలో నడవాలని,లోక రక్షకుడైన యేసు క్రీస్తు జన్మించిన రోజును క్రిస్మస్ పర్వదినంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేమ,అభిమానాలతో జరుపుకుంటారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.క్రిస్మస్ పండగను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ,క్రైస్తవ మైనారిటీ ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల హై టీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిస్మస్ పండగ గొప్పదని,ఈ పండుగను అందరూ కుటుంబ సభ్యులందరితో కలిసి ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు.ప్రపంచ మానవాళికి ప్రేమ,దయ,అహింసా మార్గాన్ని యేసుక్రీస్తు చూపారన్నారు.మనకు చాలా మతాలు ఉన్నాయని,అన్ని మతాలు కూడా ఒకే పోలికను కలిగి ఉన్నదని,మనుషులందరూ మానవత్వాన్ని కోరుకుంటారన్నారు.ఇతర వ్యక్తుల పట్ల ప్రేమ దయ కలిగి ఉండాలన్నారు.అహింస మార్గాన్ని ఆచరించటం,ఇతరుల పట్ల హాని తలపెట్టకుండా ఉండటం,ధర్మాన్ని నువ్వు కాపాడితే అది నిన్ను కాపాడుతుందన్నారు.మనుషులు అని పిలవడానికి కారణం మానవత్వం కలిగి ఉండటం అని అన్నారు.శాంతి,పరోపకారం వంటి గుణాలతో మెలగాలని యేసు చూపిన మార్గం నేటి సమాజానికి దిక్సూచిలా మారిందని కలెక్టర్ చెప్పారు.యేసు క్రీస్తు ఒక ప్రశాంతమైన సమాజాన్ని ఆకాంక్షిస్తూ ఒక ధార్మిక మార్గాన్ని ప్రజలకు సూచించారన్నారు. వారికి హాని కలిగించిన వ్యక్తిని క్షమించాలని దైవాన్ని కోరిన గొప్ప మహనీయులన్నారు.మనుషులందరూ ఒక సహోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు.మనదేశంలో విభిన్న మతాలు,కులాలు ఉన్నప్పటికి మనందరం ఒక్కటిగా ఉన్నామన్నారు.యేసు క్రీస్తు చూపిన మార్గంలో నడుస్తూ సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు.ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన కులాలు ఈ క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూ,ఆదరిస్తున్నారన్నారు.క్రైస్తవ సోదరులు శాంతికాముకులు అని,ఈ పండుగను అందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని తెలిపారు.–కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనాటి యువత సామాజిక మాధ్యమాలలో వచ్చేటటువంటి వీడియోలు,సినిమాలు చూస్తూ హింసక పాల్పడుతున్నారన్నారు. మతాలు అవినీతి,అరాచకం,సమానత్వం,ప్రశాంతతను పెంచడానికి దోహదపడతా యన్నారు.విద్యార్థులు దైవత్వాన్ని ఆచరిస్తూ హింస వైపు వెళ్లకుండా ఉండాలని తెలిపారు.అనంతరం కొవ్వొత్తిలు వెలిగించి,కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక మంది ఆచరించే మతం క్రైస్తవ మతం అని అన్నారు. ప్రపంచంలోనే ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,తోటి మానవులను ఆదరించాలని,ప్రతి వ్యక్తిలో దేవుడిని చూసి ఒకరిని ఒకరు సహకరించుకోవాలని,అందరికీ దేవుని ఆశీర్వాదాలు కలగజేయాలని కోరుతూ,క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.రెవెన్యూ డివిజన్ అధికారిగా పి.గ్లోరియా మాట్లాడుతూ ఆనంద,జైజై ధ్వానాల మధ్య క్రిస్మస్ పండుగ జరుపు కోవాలని,అందరూ దానధర్మాలు చేస్తూ సంతోషంగా ఉండాలన్నారు.క్రైస్తవ మతం ఉన్నతమైన మతం అని,స్వార్థం,అసూయ వదిలి నిన్ను వలే పొరుగు వారిని ప్రేమించు అనే సూక్తుల ప్రకారం ఆచరించి,ఎదుటివారి పట్ల ప్రేమ దయ కలిగి ఉండాలని తెలుపుతూ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ,క్రైస్తవ మైనార్టీ ఆర్థిక సంస్థ అధికారి షేక్ మహబూబ్ షరీఫ్, జిల్లా అధికారులు,లూథరన్ పాస్టర్ రెవరెండ్ డా.వరబాబు, సాల్వేషన్ ఆర్మీ మేజర్ ఏసుదాసు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు బస్సు సౌకర్యం కల్పించండి

- సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్

**బాపట్ల – నవభూమి :** ప్రతి సోమవారం ప్రతి మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ డిమాండ్ చేశారు.పట్టణంలోని శృంగారపురం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో సిపిఐ పార్టీ,బికేయం సంయుక్త పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేబీ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల క్షేత్రస్థాయిలో పరిష్కారం జరగక జిల్లా కేంద్రం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వస్తున్న అర్జీదారులకు సరైన బస్సు సౌకర్యం సమయానికి లేనందున పల్లెల నుంచి మండలాలకు వచ్చి అక్కడ నుంచి పట్టణాలకు వచ్చి జిల్లా కేంద్రానికి రావాల్సి వస్తుందని సరైన బస్సు సౌకర్యం లేక ఆలస్యం అవుతుందన్నారు.ఒక్క సమస్య పరిష్కారానికి నాలుగు పర్యాయాలు రావాల్సి వస్తుందని,అదే మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం ఉదయం 6 గంటలకు కల్పించినట్లయితే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చి అర్జీలు ఇచ్చుటకు వీలవుతుందన్నారు.సరైన బస్సు సౌకర్యం లేక ఆలస్యమై కార్యక్రమానికి అందుకో లేక పోతున్నామని వారి గోడు ఆలకించి బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని కనీసం ప్రతి సోమవారం అయినా బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ,అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల పూర్ణ చంద్రశేఖర్,బల్లికురవ మండల కార్యదర్శి గెల్ల వెంకటప్పయ్య,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వల్లేపు నరసింహం,కొనిదెన శీను తదితరులు పాల్గొన్నారు.

